క్లుప్తంగా

బహిరంగ సభను విజయవంతం చేయండి
బీజేపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్

తుక్కుగూడ: చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యే ఈ సమావేశానికి మున్సిపాలిటీ పరిధి నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు.

అమ్మవారి ఆలయాలకు తలుపులు విరాళం

మీర్‌పేట: ఆలయాభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకే అమ్మవారికి ఆలయాలకు సొంత ఖర్చుతో తలుపులు చేయించి విరాళంగా అందజేశామని తీగల క్రాంతి కిరణ్‌రెడ్డి, స్రవంతి దంపతులు అన్నారు. మీర్‌పేట ఓల్డ్ విలేజ్‌లోని నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయాలకు రూ.1.50లక్షలతో టేకు తలుపులను చేయించారు. ఈ మేరకు శనివారం వారు తలుపులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తీగల సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల సంక్షేమానికి ప్రాధాన్యం
ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: కుల వృత్తుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ , జెడ్పీటీసీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెల పెంపకం దారులకు రెండో విడుత గొర్రెలను త్వరలో అందజేస్తుందన్నారు. పెంపకందారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, పశువైద్యుడు భానునాయక్, రైతు బంధు అధ్యక్షుడు జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, రాజు, శ్రీశైలం, నారయ్య, జంగయ్య, పెంటయ్య, శేఖర్, లక్ష్మయ్య, గోపాల్ పాల్గొన్నారు.

పేదింటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేద ఇళ్ల నిర్మాణలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నాడు. ట్రస్టు నిధుల నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నారు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన వడ్ల హేమాచారి నూతన ఇంటి నిర్మాణం చేపట్టారు. డబ్బులు లేకపోవడంతో స్థానిక నాయకులు, ఉప సర్పంచ్ సుధాకర్ ద్వారా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఆయన ఇంటి నిర్మాణానికి శనివారం ట్రస్టు సభ్యులచే ఇసుక, కాంక్రీట్, సిమెంట్ స్టీల్, తదితర మెటీరీయల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, రాజేందర్‌రెడ్డి, నర్సింహ, యాదయ్యపాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

ఆమనగల్లు: మాడ్గుల మండల పరిధిలోని అవురుపల్లి గ్రామానికి చెందిన కానుగుల వీరమ్మ శనివారం మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలను మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేశ్‌గౌడ్, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీను, పెద్దయ్య, శ్రీశైలం, దుర్గయ్య ఉన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి
యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతికుమార్

ఇబ్రహీంపట్నం రూరల్: చేవెళ్లలో ఆదివారం నిర్వహించే బీజేపీ విజయసంకల్ప సభను విజయవంతం చేయాలని యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుప్పాల శాంతికుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా నిర్వహించే బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.

సేవలు విస్తరించేందుకే ట్రస్ట్‌కు సహకారం

కడ్తాల్: పేదలకు సేవ చేస్తున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కు సాలాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు ప్రియారమేశ్ సహకారం అందించారు. శనివారం మండల కేంద్రంలో రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ను కలిసిన ఎంపీటీసీ దంపతులు రూ.1.11లక్షల విలువైన 20 క్వింటాళ్ల బియ్యం, రెండు క్వింటాళ్ల పప్పు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ప్రియారమేశ్ మాట్లాడుతూ.. ఎంతో మంది పేదలకు సహకారం అందిస్తున్న ట్రస్ట్‌కు ఉడుత భక్తిగా తాము సాయం అందిచామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను చూసి సాయం అందించిన ఎంపీటీసీ ఉదారతను ప్రశంసించారు. ప్రతీ ఒక్కరికి సాయం చేయాలనే ఆలోచన ఉండాలని సూచించారు. సేవల ద్వారానే గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు.


తుక్కుగూడ: మంఖాల్‌లో రంజాన్ వేడుకలు


మహేశ్వరం: జామా మసీదులో..


మీర్‌పేట: ముస్లింలతో కార్పొరేటర్ అనిల్‌యాదవ్

భక్తిశ్రద్ధలతో రంజాన్

నియోజకవర్గ పరిధిలో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను వివరించారు. ఆయా ప్రార్థనా మందిరాల్లో రద్దీ నెలకొంది. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

- మహేశ్వరం జోన్ బృందం


కందుకూరు: మహ్మద్‌నగర్ ఎస్‌ఐ శ్రావణ్‌ను సన్మానిస్తున్న ముస్లింలు


కందుకూరు: నేదునూరులో శుభాకాంక్షలు చెప్పుకొంటున్న ముస్లింలు


పహాడీషరీఫ్: బందోబస్తును పర్యవేక్షిస్తున్న చౌహాన్, జాయింట్ సీపీ సీపీ సత్యనారాయణ


హుడాకాంప్లెక్స్: ప్రార్థనలకు హాజరైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా


మహేశ్వరం: మన్సాన్‌పల్లిలో మత బోధకుడితో ముస్లింలు


పహాడీషరీఫ్: శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేత కార్తీక్ రెడ్డి


తుక్కుగూడ: రావిర్యాలలో సరుకుల పంపిణీ

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం


మాట్లాడుతున్న రమ

- వీఓఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ

కందుకూరు: వీఓఏల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని వీఓఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్‌వి.రమ తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె శనివారంతో ఆరవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. కాగా వీరికి ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. 19 ఏళ్లుగా వీఓఏలు సమర్థవంతంగా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నా వారిని పట్టించుకోవడం లేదన్నారు. వీఓఏలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు వారిని క్రమబద్ధీకరించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ను తీసుకొస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.కవిత, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆలువాల రవికుమార్, సీఐటీయూ మహేశ్వరం, కందుకూరు మండలాల కన్వీనర్లు ఏర్పుల శేఖర్, బుట్టి బాలరాజు, శివలీల, సరస్వతి, సంగీతలక్ష్మీ, పద్మ, రాంచంద్రారెడ్డి, రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

తెచ్చింది తొమ్మిది కోట్లు.. ఖర్చు చేసింది మూడు కోట్లు

- మిగిలిన రూ.6 కోట్లు ఎక్కడ?
- ఆర్టీఐ ఆధారాలతో మంత్రిని ప్రశ్నించిన అందెల

బడంగ్‌పేట్: అభివృద్ధి పేరుతో కారెక్కిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆర్టీఐ ద్వారా సేకరించిన సీడీపీ, ఎస్‌డీఎఫ్, సీబీఎఫ్ నిధుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృది పథకం(సీడీఎఫ్) కింద రూ.9 కోట్లు మంజూరు అయితే రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన రూ.6 కోట్లు ఏమయ్యాయని మంత్రిని ప్రశ్నించారు. స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) కింద నాలుగేళ్లల్లో రూ.1.7కోట్ల నిధులు మంజూరైతే కేలవలం రూ.44.90లక్షలతో పనులు చేపట్టారన్నారు. కృషియల్ బ్యాలెన్సింగ్ ఫండ్(సీబీఎఫ్) కేవలం రూ.20 లక్షలు మాత్రమే తెచ్చారన్నారు.


మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

కేవలం మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో శిలఫలకాలు వేస్తూ మంత్రి సబితారెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నేను వెల్లడించిన లెక్కల కంటే ఒక్క రూపాయి ఎక్కువ తెచ్చిన నియోజకవర్గం నడిబొడ్డున ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. నియోజకవర్గం నుంచి వేలకోట్ల టాక్సులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఖర్చు చేస్తుంటే సబితారెడ్డి ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ వద్ద మాట్లాడే ధైర్యం ఆమెకు లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. త్వరలో అన్ని డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లో ఎంత అభివృద్ధి చేశారనేది ఆర్టీఐ ఆధారాలతో నియోజకవర్గం అంతా కలియ తిరిగి ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీధర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శివకుమార్, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి ఆశయాలను సాధిద్దాం


మహేశ్వరం: సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, నాయకులు


తుక్కుగూడ: నివాళి అర్పించిన మంత్రి, బీఆర్‌ఎస్ నాయకులు

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: మాజీ మంత్రి పి.ఇంద్రారెడ్డి ఆశయాలను సాధిద్దామని రాష్ట్ర విద్యాశాఖ సబితారెడ్డి అన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఇంద్రారెడ్డి అభిమానులు చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధికి నివాళులర్పించేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ఇంద్రారెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆయన బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేసేవారని గుర్తు చేశారు. పేదల పెన్నిధిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని, ప్రతి నాయకుడు, కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. యువతకు ఇంద్రారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, నాయకులు జాన్‌రెడ్డి, రమేశ్, దేవవరం గౌడ్, నర్సింహ యాదవ్, ఆంజనేయులు గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, రమేశ్‌యాదవ్, సురేశ్‌గౌడ్, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో..

మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి పేదల కోసం పని చేశారన్నారు. విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమాల్లో ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వర్ణగంటి ఆనందం, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, శివగంగ ఆలయ మాజీ చైర్మన్ నవీన్, ఆలయ డైరెక్టర్ చంద్రయ్య ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బాలయ్య, నాయకులు అంధ్యా నాయక్, రాఘవేందర్ గౌడ్, కృష్ణ, మోతీలాల్ నాయక్, కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన నేతలు

కందుకూరు: మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి వర్ధంతిని సందర్భంగా మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం కౌకుంట్లలోని ఆయన స్మారక స్థలం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు ఎస్.లచ్చానాయక్, మేఘనాథ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, పాండుగౌడ్, సదానంద్‌గౌడ్, దీక్షిత్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కార్తీక్, వెంకటేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి కాలనీలో..

పహాడీషరీఫ్: తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడు మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు యంజాల అర్జున్ అన్నారు. ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని సబితా ఇంద్రారెడ్డి కాలనీలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రం చారి, పరమేశ్, భాస్కర్ నాయక్, సిద్దు, వెంకటేశ్ నాయక్, గంగా నాయక్, విఠల్ నాయక్, రూప్‌సింగ్ నాయక్, బాబురావు, రాజు, ప్రభాకర్ చారి, మొగులయ్య, రాంచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు: కౌకుంట్లలో ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పహాడీషరీఫ్: జల్‌పల్లిలో నివాళులర్పిస్తున్న అర్జున్ తదితరులు


మహేశ్వరం: బీఆర్‌ఎస్ కార్యాలయంలో..

తాగునీరు వృథా

పహాడీషరీఫ్: జల్‌పల్లి గ్రామంలో కృష్ణా తాగునీరు రోడ్డు పాలవుతున్నాయి. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ మాదిరిగా రోజు విడిచి రోజు కాకుండా ఐదారు రోజులకు ఒకసారి కృష్ణా నీరు సరఫరా చేస్తున్నారు. ఈ కారణంగా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాల్వ్‌ల నుంచి తాగునీరు లీకై రోడ్లపై పారుతోంది. మరమ్మతులు చేస్తున్నామని చెబుతున్నా అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. తాజాగా శనివారం జల్‌పల్లి గ్రామంలో నీరంతా రహదారులను ముంచెత్తుతూ పారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి నీటి వృథాను అరికట్టాలని కోరారు.


జల్‌పల్లిలో రోడ్డుపై పారుతున్న తాగునీరు

ప్రయాణికులతోనే సంస్థకు మనుగడ


మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం అశోక్‌రాజు

- డీఎం అశోక్‌రాజు
- కండక్టర్లకు ఛాలెంజింగ్ ట్రైనింగ్

ఇబ్రహీంపట్నం: ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లని వారి మన్ననలను పొందేందుకు ఆర్టీసీ సిబ్బంది అన్నివిధాల కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డీఎం అశోక్‌రాజు, సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేశ్ అన్నారు. రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం డిపోలో కండక్టర్లకు ఛాలెంజింగ్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ సంస్థ మనుగడకైనా ఆదాయవనరులు అవసరమన్నారు. ఆర్టీసీకి ప్రయాణిల నుంచే ఆదాయం సమకూరుతుందన్నారు. అలాంటి ప్రయాణికులతో కండక్టర్లు ఎక్కువ అనుబంధాన్ని కలిగియుంటారని చెప్పారు. నష్టాలు చవి చూడకుండా ఆర్టీసీ ఆర్థికంగా పరిపుష్టిగా మారాలంటే కండక్టర్లు ప్రమాణికులతో మర్యాదకరంగా మసులుకోవాలని, చిరునవ్వుతో పలకరిస్తూ మన్ననలను పొందాలన్నారు. ప్రయాణీకుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు పరిశీలించాలన్నారు. వారి నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈఎం సత్తయ్య, వెల్ఫేర్ కమిటీ సభ్యులు వీరన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.